కేసీఆర్, కేటీఆర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గండ్ర

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును మర్యాద పూర్వకంగా బుధవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు కలిశారు. అనంతరం మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ ను అసెంబ్లీలో కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు.

– అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి

www.aksharadarbar.com

బుధవారం 24, జూలై 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :145 | పేజీలు : 05 | వెల : 05

కేసీఆర్ ఎక్కడ దాక్కున్నరు

తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఎందుకు మాట్లాడరు

సీఎం రేవంత్ రెడ్డి

మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేం సరిపోతాం..

సీఎం రేవంత్‌కు కేటీఆర్ కౌంటర్

మాటల యుద్ధం!

02

- బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందాలతోనే రాష్ట్రానికి అన్యాయం
- కేంద్ర బడ్జెట్ పై చర్చలో సీఎం రేవంత్ రెడ్డి
- వాడీవేడిగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

అధికార పక్షం వర్సెస్ బీఆర్ఎస్ మధ్య మాటల తూటాలు

తెలంగాణకు అన్యాయం జరిగింది. కేంద్రం బడ్జెట్ లో వివక్ష చూపింది. దీనిపై అసెంబ్లీలో చర్చ జరుగుతున్న సమయంలో అపారమైన అనుభవం ఉన్న మాజీ ముఖ్యమంత్రి ఎందుకు రాలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ చేసిన తప్పిదాలకు ప్రజలు శిక్షించినా ఆ పార్టీ నేతల వైఖరిలో ఇంకా మార్పు రాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలకు మంచి బుద్ధి కలగాలని ప్రార్థిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు రెండో రోజు బుధవారం వాడీవేడిగా కొనసాగాయి. ప్రశ్నోత్తరాల సమయంలో అధికార పక్షం వర్సెస్ బీఆర్ఎస్ మధ్య మాటల తూటాలు పేలాయి. తెలంగాణకు అన్యాయం జరగడంపై జరిగిన చర్చలో భాగంగా రేవంత్, కేటీఆర్ ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కుల గురించి సభలో చర్చ జరుగుతున్నప్పుడు 25 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది. పదేళ్లు సీఎం అని చెప్పుకునే ప్రతిపక్ష నేత ఎక్కడ దాక్కున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సభలో కనిపిస్తే ప్రధాని మోదీ ఏమనుకుంటారో అనే భయంతో కేసీఆర్ ఎక్కడో దాక్కున్నారు అంటూ రేవంత్ ఎద్దేవా చేశారు. దీనికి కేటీఆర్ ధీటుగా బదులు ఇచ్చారు. ఇక్కడుండే నాయకుడి స్థాయికి మేం చాలని.. కేసీఆర్ అవసరం లేదన్నారు. ఆయన వచ్చినా రాకపోయినా తప్పకుండా సమాధానం చెప్పే సత్తా మాకుందని స్పష్టం చేశారు. మీ సత్తా కూడా తెలుసునని.. కేసీఆర్ అవసరం లేదని.. మీకు తాము సరిపోతామన్నారు. తమకు సమాధానం చెప్పాలని అన్నారు.

–అక్షర దర్బార్, హైదరాబాద్

ఆర్టీసీపై గరం గరం చర్చ

హరీశ్ రావు, పొన్నం ప్రభాకర్ మధ్య డైలాగ్ వార్

అసెంబ్లీలో ఆర్టీసీ అంశంపై హాట్ హాట్‌గా డిస్కషన్ జరిగింది. క్వశ్చన్ అవర్‌లో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. కార్మికుల యూనియన్ పునరుద్ధరణ, పీఆర్సీ బకాయిలు, ఆర్టీసీలో ఖాళీలపై ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం ఎప్పుడు పూర్తి చేస్తారు ? అపాయింట్‌మెంట్ డేట్‌ని ఎప్పుడు ప్రకటిస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్ హరీశ్ రావుకు కౌంటర్ ఇచ్చారు. ఆర్టీసీ కార్మికులు 50 రోజులు సమ్మె చేసినప్పుడు బీఆర్ఎస్ నేతలకు సోయి లేదా? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఆదరబాదరగా ప్రభుత్వంలో విలీనం చేశారని మండిపడ్డారు. కార్మిక సంఘాలను రద్దు చేసిందే బీఆర్ఎస్ అని చెప్పారు. —హైదరాబాద్, అక్షరదర్బార్

02

సింగరేణిని ప్రైవేటీకరించం

- ఆ ఆలోచన కేంద్రానికి లేదు..
- ప్రైవేటీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వ చేతుల్లోనే..
- లోక్ సభలో స్పష్టం చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

02

తెలంగాణ భవిష్యత్ ఆశాకిరణం కేటీఆర్

- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- ఘనంగా కేటీ రామారావు జన్మదిన వేడుకలు
- బీఆర్ఎస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం

02

ఉపాధ్యాయురాలు సస్పెన్షన్

- అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు
- తనిఖీలో గుర్తించిన జిల్లా కలెక్టర్

03

నేపాల్‌లో ఘోర విమాన ప్రమాదం

- రాజధాని ఖాట్మండు విమానాశ్రయంలో కూప్పకూలిన ప్లేన్..
- టేకాఫ్ అవుతుండగా ఘటన
- 19 మంది మృతి..!

04

- కేసీఆర్ ఎక్కడ దాక్కున్నరు
- తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఎందుకు మాట్లాడరు
- బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందాలతోనే రాష్ట్రానికి అన్యాయం
- కేంద్ర బడ్జెట్‌పై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి
- మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేం సరిపోతాం..
- సీఎం రేవంత్‌కు కేటీఆర్ కౌంటర్
- వాడీవేడిగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- అధికార పక్షం వర్సెస్ బీఆర్ఎస్ మధ్య మాటల తూటాలు

మాటల యుద్ధం

అక్షర దర్బార్, హైదరాబాద్ :

తెలంగాణకు అన్యాయం జరిగింది. కేంద్రం బడ్జెట్‌లో వివక్ష చూపింది. దీనిపై అసెంబ్లీలో చర్చ జరుగుతున్న సమయంలో అపారమైన అనుభవం ఉన్న మాజీ ముఖ్యమంత్రి ఎందుకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ చేసిన తప్పిదాలకు ప్రజలు శిక్షించినా ఆ పార్టీ నేతల వైఖరిలో ఇంకా మార్పు రాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలకు మంచి బుద్ధి కలగాలని ప్రార్థిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు రెండో రోజు బుధవారం వాడీవేడిగా కొనసాగాయి. ప్రశ్నోత్తరాల సమయంలో అధికార పక్షం వర్సెస్ బీఆర్ఎస్ మధ్య మాటల తూటాలు పేలాయి. తెలంగాణకు అన్యాయం జరగడంపై జరిగిన చర్చలో భాగంగా రేవంత్, కేటీఆర్ ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కుల గురించి సభలో చర్చ జరుగుతున్నప్పుడు 25 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది.. పదేళ్లు సీఎం అని చెప్పుకునే ప్రతిపక్ష నేత ఎక్కడ దాక్కున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సభలో కనిపిస్తే ప్రధాని మోదీ ఏమనుకుంటారో అనే భయంతో కేసీఆర్ ఎక్కడో దాక్కున్నారు అంటూ రేవంత్ ఎద్దేవా చేశారు. దీనికి కేటీఆర్ ధీటుగా బదులు ఇచ్చారు. ఇక్కడుండే నాయకుడి స్థాయికి మేం చాలని.. కేసీఆర్ అవసరం లేదన్నారు. ఆయన వచ్చినా రాకపోయినా తప్పకుండా సమాధానం చెప్పే సత్తా మాకుందని స్పష్టం చేశారు. మీ సత్తా కూడా తెలుసునని.. కేసీఆర్ అవసరం లేదని.. మీకు తాము సరిపోతామన్నారు. తమకు సమాధానం చెప్పాలని అన్నారు.

ఆర్టీసీపై గరం గరం

హరీష్ రావు, పొన్నం ప్రభాకర్ మధ్య డైలాగ్ వార్

హైదరాబాద్, అక్షరదర్బార్ : అసెంబ్లీలో ఆర్టీసీ అంశంపై హాట్ హాట్‌గా డిస్కషన్ జరిగింది. క్వశ్చన్ అవర్‌లో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. కార్మికుల యూనియన్ పునరుద్ధరణ, పీఆర్సీ బకాయిలు, ఆర్టీసీలో ఖాళీలపై ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం ఎప్పుడు పూర్తి చేస్తారు ? అపాయింట్‌మెంట్ డేట్‌ని ఎప్పుడు ప్రకటిస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్ హరీష్‌రావుకు కౌంటర్ ఇచ్చారు. హరీష్ వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందంటూ ఎద్దేవా చేశారు. ఆర్టీసీ అంశాన్ని బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని పొన్నం మండిపడ్డారు. ఆర్టీసీ కార్మికులు 50 రోజులు సమ్మె చేసినప్పుడు బీఆర్ఎస్ నేతలకు సోయి లేదా ? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఆదరబాదరగా ప్రభుత్వంలో విలీనం చేశారని మండిపడ్డారు. కార్మిక సంఘాలను రద్దు చేసిందే బీఆర్ఎస్ అని చెప్పారు. కార్మిక సంఘాలు దీక్షలు చేసినప్పుడు బీఆర్ఎస్ వివక్ష చూపిందన్నారు. 10 ఏళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని చంపేసిందన్నారు. కార్మిక సంఘాలను రద్దు చేయాలన్నవారే యూనియన్లను పునరుద్ధరించాలని అంటున్నారని ఫైర్ అయ్యారు. 50 రోజులు కార్మికులు సమ్మె చేస్తే గత ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. తాము వచ్చిన తర్వాత ఆర్టీసీని లాభాల బాట పట్టిస్తున్నామని పొన్నం వెల్లడించారు.

భవిష్యత్ ఆశాకిరణం కేటీఆర్

- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- ఘనంగా కేటీ రామారావు జన్మ దిన వేడుకలు
- బీఆర్ఎస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం
- విద్యార్థులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ

అక్షరదర్బార్, హనుమకొండ : తెలంగాణ భవిష్యత్ ఆశాకిరణం కేటీఆర్ అని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలను హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను పార్టీ శ్రేణుల సమక్షంలో కట్ చేశారు. అనంతరం మొక్కలు నాటారు.

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా భద్రకాళి ఆలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధార్మిక భవనంలోని వేద పాఠశాల విద్యార్థులకు వేద గ్రంథాలను, వస్త్రాలను అందజేశారు. నగరంలో చిరువ్యాపారులకు గొడుగులను అందజేశారు. మదర్సాలో విద్యార్థులకు పండ్లు, బ్రెడ్డు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీజీఏ రాష్ట్ర అధ్యక్షులు మర్రి యాదవరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు దాస్యం విజయ్ భాస్కర్, జోరిక రమేష్, సిరాజుద్దీన్, మేకల బాబురావు, కుసుమ లక్ష్మీ నారాయణ, తండమల్ల వేణు, మాజీ ఎంపీపీ రఘు, నాయకులు నరెడ్ల శ్రీధర్, సల్వాజీ రవీందర్ రావు, బుద్దె వెంకన్న, రామ్మూర్తి, మైనార్టీ నాయకులు నయీమొద్దీన్, ఖుద్దూస్ పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దాస్యం వినయ్ భాస్కర్, పార్టీ ముఖ్య నాయకులు

కలెక్టరేట్‌లో సహాయ కేంద్రం

- రుణమాఫీపై సందేహాల నివృత్తి కోసం ఏర్పాటు
- కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ

అక్షర దర్బార్, హనుమకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకాన్ని ఈ నెల 18న ప్రారంభించడం జరిగింది. మొదటగా రూ. లక్ష లోపు ఉన్న వారికి మాఫీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా రుణమాఫీ పథకంపై లబ్ధిదారులకు ఎలాంటి సందేహాలు వచ్చినా వాటిని పరిష్కరించే దిశలో ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలనే ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లాలో ఈనెల 19న జిల్లా కలెక్టర్ ఆదేశంతో కలెక్టరేట్ లో సహాయ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సహాయ కేంద్రంలో రుణమాఫీ పథకంపై సందేహాలున్న రైతులు సంప్రదించి నివృత్తి చేసుకొనుటకు ఈ మొబైల్ నెంబర్ కు9494283284 ఫోన్ చేయవచ్చు లేదా నేరుగా సహాయ కేంద్రాన్ని సంప్రదించగలరని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన సహాయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడున్న అధికారులతో వచ్చిన విజ్ఞాపనలను లేదా ఫోన్ కాల్ లకు వెంటనే తగిన సమాచారం లబ్ధిదారులకు అందజేయాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

సింగరేణిని ప్రైవేటీకరించం

- లోక్ సభలో స్పష్టంచేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

అక్షర దర్బార్, న్యూఢిల్లీ : సింగరేణిని ప్రవేటీకరించే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో స్పష్టం చేసింది. బుధవారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సింగరేణి ప్రైవేటీకరణపై క్లారిటీ ఇవ్వాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కోరారు. ఆయన ప్రశ్నపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఏ బొగ్గు గనినీ ప్రైవేటు పరం చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని చెప్పారు. ప్రైవేటీకరణ చేయాలంటే 51 శాతం వాటా ఉన్న రాష్ట్ర నిర్ణయమే కీలకమని చెప్పారు. సింగరేణి ప్రైవేటీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉందని వెల్లడించారు. ఒడిశాతో చర్చించి సింగరేణికి ఒక గనిని కేటాయించామని తెలిపారు. సింగరేణికి కేంద్రం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

భూపాలపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

గిర్ని బావి లో కేక్ కట్ చేస్తున్న మండల టీఆర్ఎస్ శ్రేణులు

ఘనంగా కేటీఆర్ బర్త్ డే

కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన శ్రేణులు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

దుగ్గొండిలో..

అక్షర దర్బార్, దుగ్గొండి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ దుగ్గొండి మండల అధ్యక్షుడు రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోమల భద్రయ్య, యూత్ అధ్యక్షుడు నగరబోయిన తిరుపతి యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

పరకాలలో..

అక్షర దర్బార్, పరకాల : కేటీఆర్ బర్త్ డే సందర్భంగా పరకాల పట్టణ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు దుంపేటి నాగరాజు ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు దామెర మొగిలి, చందుపట్ల సుజాత, సాయి, తిరుపతి రెడ్డి, శనిగరపు నవీన్ ,గొర్రె రాజు, పీఏసీఎస్ పరకాల, మాదారం చైర్మన్ నల్లెల లింగమూర్తి, గుండబోయిన నాగన్న, డైరెక్టర్ పంచగిరి శ్రీను, కోఆప్షన్ సభ్యులు పాడి సుజాత భగవాన్ రెడ్డి, షాబీర్ , మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, మహిళా ప్రధాన కార్యదర్శి సొంబరాజు జ్యోతి, సీనియర్ నాయకులు పంచగిరి సుధాకర్, బట్టు రవి, తెలంగాణ కుమార్, మక్షుదిన్ , వార్డు అధ్యక్షులు బొట్ల నరేష్ , భిక్షపతి నాయకులు ఏకు సుభాష్, శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరకాలలో కేక్ కట్ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

ఉపాధ్యాయురాలు సస్పెన్షన్

- అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు
- తనిఖీలో గుర్తించిన జిల్లా కలెక్టర్

అక్షర దర్బార్, లింగాలఘణపురం: జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం లింగాలఘణపురం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. వనపర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును పరిశీలించారు. ఈ సందర్భంగా హరిజనకాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హాజరు పట్టికను పరిశీలించారు. ఉపాధ్యాయురాలు శ్రీదేవి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అవుతున్న నేపథ్యంలో ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట డీఈవో రాము, ఎంఈవో కేఆర్ లత, తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేసిన కలెక్టర్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, గణపురం మండలం చెల్పూర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ రిజిస్టర్ పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. జ్వర సర్వే ముమ్మరంగా చేయాలని అన్నారు. మహాదేవపూర్ ఆసుపత్రిలో ప్రసూతి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రసూతి వైద్యాధికారి నియామకానికి చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మధుసూదన్, ఉప వైద్యాధికారి కొమురయ్య, చిరంజీవి, ప్రోగ్రాం అధికారులు శ్రీదేవి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

అక్షర దర్బార్, సంగెం : తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 6,7 తేదీల్లో బీసీ కులగణన సాధనకై చలో ఢిల్లీ కార్యక్రమం వాల్ పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్, మహిళా అధ్యక్షురాలు గుంటి స్వప్న, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు వాసం సాంబయ్య, రాష్ట్ర కార్యదర్శి సురేష్, సంజీవ కుమార్, సతీష్, సాంబయ్య, కోటి, రవి, రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్రం దిష్టిబొమ్మ దహనం

అక్షర దర్బార్, పరకాల : మోడీ ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి చూపెట్టిందని పరకాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్ కూడలిలో కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాస్తారోకో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, ఎండీ రంజాన్ అలీ, చిన్నాల గోనాథ్, ఒంటరి రామ్మూర్తి, మెరుగు శ్రీశైలం,చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ శ్రీనివాస్, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో కలిసి వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలను కూడా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, రత్నం ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కను నాటి నీరు పోస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

అక్షర దర్బార్, పరకాల : పీఆర్టీయూ టీఎస్ నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో బుధవారం కంఠాత్మకూర్, కౌకొండ, నడికూడ, రాయపర్తి, చర్లపల్లి, పులిగిల్ల, చౌటుపర్తి పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మాట్లాడుతూ.. పెండింగు డీఏలను ఇప్పించేలా కృషి చేస్తామని, ఎస్జీటీలకు పదోన్నతులు, సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, నన్నసాహెబ్, పరకాల మండల అధ్యక్షుడు దగ్గు తిరుపతి రావు, మాజీ అధ్యక్షులు మోడెమ్ రాజేందర్ బాబు, బూర శంకర్రావు, చెరిపెల్లి ప్రేమానందం పాల్గొన్నారు.

సభ్యత్వాలు అందిస్తున్న నాయకులు

ముగ్గురు ఎస్సైల బదిలీలు

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న ముగ్గురు ఎస్సైలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు గణపురం ఎస్సైగా పనిచేస్తున్న సాంబమూర్తిని జయశంకర్ భూపాలపల్లి సీసీఎస్ ఎస్సైగా బదిలీ అయ్యారు సిసిఎస్ ఎస్సైగా పనిచేస్తున్న భాస్కరరావును విఆర్ భూపాలపల్లికి , అదే విధంగా రేగొండ ఎస్సైగా పనిచేస్తున్న రవికుమార్ ను వీఆర్ భూపాలపల్లికి బదిలీ కాగా, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ ఎస్సైగా పనిచేస్తున్న సందీప్ కుమార్ ను రేగొండ ఎస్సైగా బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఉత్తర్వులను జారీ చేశారు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పరకాల-భూపాలపల్లి జాతీయ రహదారి కొంపెల్లి క్రాస్ వద్ద మంగళవారం భూపాలపల్లి ఆర్టీసీ మంగీలాల్ వాహనం ఢీ కొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైన విషయం విదితమే. వీరిలో కొంపల్లి గ్రామానికి చెందిన ఎల్లయ్య చికిత్స పొందుతూ బుధవారం మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

తెలంగాణపై మోడీ వివక్ష

- బీజేపీ ఎంపీలు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- హన్మకొండలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

అక్షరదర్బార్, హనుమకొండ: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి చూపి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి రాష్ట్రం పట్ల తన వివక్షతను, విద్వేషాన్ని ప్రదర్శించారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో హనుమకొండ కాళోజీ సెంటర్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... మొదటి నుండి తెలంగాణ పట్ల ప్రధాని మోదీ సవతి తల్లి ప్రేమే చూపిస్తున్నారని అన్నారు. గత పదేళ్లుగా రాష్ట్రానికి ప్రతి బడ్జెట్‌లో అన్యాయం చేస్తూనే వచ్చారని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపినందుకు, విభజన హామీల సందర్భంగా ఇచ్చిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, అధిక నిధులు రాబట్టడంలో విఫలమైనందుకు వెంటనే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో పాటు బీజేపీ ఎంపీలు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో బీజేపీ ఉనికి లేకుండా చేస్తారని ఆయన హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్. అశోక్ స్టాలిన్, నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి, జక్కు రాజు గౌడ్, నిమ్మల మనోహర్, శంకర్ నాయక్, రమేష్ దేవా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నేపాల్ లో ఘోర విమాన ప్రమాదం

19 మంది మృతి!

అక్షరదర్బార్, ఢిల్లీ : నేపాల్‌లో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. రాజధాని ఖాట్మండు విమానాశ్రయంలో విమానం కుప్పకూలిపోయింది. ఈ దుర్ఘటనలో 19 మంది మరణించారు. ఐదుగురి మృతదేహాలను వెలికితీసినట్లు స్థానిక మీడియా బుధవారం నివేదించింది. శౌర్య ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం టేకాఫ్ అవుతుండగా ఒక్కసారి కూలిపోయింది. పోఖారాకు వెళ్లే శౌర్య ఎయిర్‌లైన్స్ విమానం ఉదయం 11 గంటలకు మంటల్లో చిక్కుకుంది. ఈ దుర్ఘటనలో సిబ్బంది సహా 19 మంది ప్రాణాలు కోల్పోయారని నేపాల్ మీడియా తెలిపింది. ప్రమాద సమయానికి విమానంలో నలుగురు సిబ్బంది, 19 ప్రయాణికులున్నారు. టేకాఫ్ అవుతుండగా కూలిపోవడంతో మంటలు చెలరేగి అందులోని ప్రయాణికులు, సిబ్బంది సజీవ దహనమయ్యారు. టేకాఫ్ అయిన క్షణాల్లోనే రన్‌వే నుంచి జారిపోవడంతో విమానంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని అధికారులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

మొక్కలు నాటడాన్ని హాబీగా చేసుకోవాలి

కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

అక్షర దర్బార్, కాటారం : పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరు హాబీ గా అలవాటు చేసుకోవాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి సూచించారు. బుధవారం కాటారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో వన మహోత్సవంలో భాగంగా డీఎస్పీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణను బాధ్యతగా భావించాలని కోరారు. కార్యక్రమంలో కాటారం సీఐ నాగార్జున రావు, ఎస్సై అభినవ్, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కను నాటుతున్న కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలి

అక్షర దర్బార్, కాటారం : వర్షాకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని భూపాలపల్లి జిల్లా డివిజన్ లెవెల్ పంచాయతీ అధికారి వీరభద్రయ్య సూచించారు. బుధవారం కాటారం మండలంలోని గంగారం గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలోని పలు రికార్డులని పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. అనంతరం గంగారం అలుగు వాగుని పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ ఉన్నారు.

సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలి

జిల్లా సహకార కేంద్రం అధికారి సంజీవరెడ్డి

అక్షర దర్బార్, దుగ్గొండి : సహకార సంఘాల ద్వారా రైతులకు సరిపడా ఎరువుల బస్తాలు అందుబాటులో ఉంచాలని జిల్లా సహకార కేంద్రం అధికారి సంజీవరెడ్డి తెలిపారు. బుధవారం దుగ్గొండి మండలంలోని నాచినపల్లి సొసైటీ పరిధిలోని తిమ్మంపేట, తొగర్రాయి ఎరువుల విక్రయ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాకును పరిశీలించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సుకినే రాజేశ్వరరావు, సీఈవో సోమ ఓంకార్, సిబ్బంది మద్దెల సుధాకర్, చొప్పరి రజిని కుమార్ పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలని బాధితుల ఆందోళన

బైక్ ను ఢీకొన్న కారు
ఇద్దరు యువకులు మృతి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : నిర్లక్ష్యంగా కారు నడిపి ఇద్దరి ప్రాణాలను బలిగొన్న కారు యజమాని నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మృతుల కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగిన ఘటన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కమలాపూర్ గ్రామానికి చెందిన నరేష్, ప్రమోద్ బైక్ పై వెళ్తుండగా భూపాలపల్లికి చెందిన అనిల్ రెడ్డి కారులో వస్తూ ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో నరేష్, ప్రమోద్ అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో నిర్లక్ష్యంగా కారు నడపడం వల్లనే ఇద్దరు యువకులు చనిపోయారని ఆరోపిస్తూ మృతుల బంధువులు ఆందోళన చేయడంతో రూ.10 లక్షలు ఇచ్చేందుకు అనిల్ రెడ్డి ఒప్పుకున్నా డు. దీనికి మధ్యవర్తిగా బియ్యం షాపు యజమాని మహేష్ రెడ్డి ఉన్నారు. ఈ క్రమంలో పరిహారం చెల్లించడంలో జాప్యం కావడంతో బాధితులు బుధవారం మహేష్ రెడ్డికి చెందిన బియ్యం షాపు ముందు ఆందోళనకు దిగారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

డిస్ట్రిక్ట్ ట్రాన్స్ పోర్ట్ అధికారి జి.వేణుగోపాల్

ఉత్తమ డ్రైవర్లను సన్మానిస్తున్న ఆర్టీసీ అధికారులు

అక్షర దర్బార్, వరంగల్ : అప్రమత్త డ్రైవింగ్ తో ప్రమాదాలను నివారించవచ్చునని హనుమకొండ డిస్ట్రిక్ట్ ట్రాన్స్ పోర్ట్ అధికారి జి.వేణుగోపాల్ అన్నారు. హన్మకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, డ్రైవింగ్ చేస్తున్న క్రమంలో రోడ్డు సంకేతాలతో పాటు ఎదుటి వాహన కదలికలను కూడా గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో హనుమకొండ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కిషోర్ బాబు, ట్రాఫిక్ సూపర్ వైజర్ నజియా సుల్తానా, మెకానికల్ సూపర్ వైజర్ చంద్రశేఖర్, డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ డ్రైవర్లను సన్మానించారు.

రేషన్ బియ్యం పట్టివేత

అక్షర దర్బార్, చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 350 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, ఇన్ స్పెక్టర్ రాజు బుధవారం తెలిపారు. గ్రామ శివారులోని శ్రీధర్ రెడ్డికి చెందిన సాయిరాం బిన్నీ రైస్ మిల్లులో చెన్నారావుపేట పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.9.10 లక్షల విలువ చేసే 350 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ తెలిపారు.